అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యౌషధము
అమృతాంజన లిమిటెడ్, మద్రాసు-4. బొంబాయి-1. కలకత్తా-7.

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 86

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 27-6-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

ఉబ్బసము
ఏళ్ళాళ్లనుండి ఉన్నవూ, ఏస్థితిలో ఉన్నవూ తక్షణ నివారణకు, పూర్తి నివారణకుకూడా మందులు గలవు. చాల మొండి కేసులలో సహితము వాడి సుఖించుచున్నారు. దేశము అన్ని మూలలనుండియూ ప్రశంసా పత్రములు కురియుచున్నవి. తిటకెవరు, సలహా ఉచితం.
కల్పతరు ఫార్మసీ (Regd) రాజమండ్రి.

కేరళ శాసన సభనుంచి వైదొలగడానికి ప్రతిపక్షాల సంకల్పం

త్వరలోనే సభాపతికి రాజీనామా పత్రాల దాఖలు: కాంగ్రెస్ సభ్యుని వెల్లడి

ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయం

అలెప్పీ, జూన్ 25: కేరళ శాసనసభలోని ప్రతిపక్ష సభ్యులు 62 మంది, రాజీనామా పత్రాలను జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారని, ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి తొలి చర్యగా, త్వరలో తమ తమ రాజీనామాలను సభాపతికి అందచేస్తారని శాసనసభలోని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మాలెట్ గోపీనాథపిళ్లై వెల్లడిచేశారు.

నిన్న కలెక్టర్ కార్యాలయంముందు కాంగ్రెస్, పి. ఎస్. పి. వాలంటీర్ల పికెటింగ్‌కు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ పిళ్లై ఈ సంగతి బయటపెట్టారు.

రాష్ట్ర శాసనసభలో మొత్తం సభ్యుల సంఖ్య 127. వీరిలో కాంగ్రెస్ సభ్యులు 43, పి. ఎస్. పి. 9, ముస్లిం లీగ్ 8, స్వతంత్ర 1 నాయర్ బ్లాక్ ఒకరు, కమ్యూనిస్టులు 64 మంది ఉన్నారు. కమ్యూనిస్టు సభ్యులు 64 మందిలో ఒకరు సభాపతి.

పి. ఎస్. పి. రాచన సమితి నిర్ణయం

కోయంబత్తూరు, జూన్ 25: కేరళలో ప్రభుత్వ ప్రతికూల ఆందోళనను తీవ్రతరం చేయటానికి ప్రజాసోషలిస్టు పార్టీ కేంద్రకార్యవర్గం నిర్ణయించినట్లు తెలిసింది.

ఈ కార్యవర్గ సమావేశం నేడక్కడ 6 గంటలసేపు జరిగింది. రేపు కూడా జరగనున్నది.

నేటి సమావేశంలో శ్రీ పట్టంతాను పిళ్ళై, కేరళలో ప్రస్తుతించిన పార్టీ ప్రముఖులు వెల్లడించిన అభిప్రాయాలను విన్నతర్వాత పైన తెల్పిన నిర్ణయం చేశారట. ఆందోళనను తీవ్రం చేయటానికి ఏ మేమి చేయాలో కూడా చర్చించారనీ, ఏ రూపంలో దీనిని కొనసాగించాలో కేరళ ప్రజాసోషలిస్టుపార్టీ కివదిలి పెడతారనీ ఒక ప్రముఖుడు తెలిపారు.

ప్రధాన సమస్యలను గురించి ప్రతికూలపక్షాలతో సంప్రతించటానికి కేంద్రమేవని కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకరన్ నంబూద్రిపాడ్ పేరు చేసిన ప్రకటనను కూడా కార్యవర్గం పరిశీలించిందట. సమాధానానికి సావకాశమేమీ అందులో లేదనీ, మంత్రివర్గాన్ని తొలగి పితప్పనమ్మ పరిష్కారంకాదనే అభిప్రాయమే కనిపించిందట.

శ్రీ పిళ్ళై ముఖ్యమంత్రి ప్రకటనపై వ్యాఖ్యానంచెస్తూ 'బారాటం ద్విగుణీకృతోత్సాహంతో జరుగుతుందన్నారు.

శ్రీ అశోక్ మెహతాకూడా ఆమాటే అన్నారు.

నాయర్ సేవాసమాజం తాలూకు విమోచనసమర సమితికూడా ప్రభుత్వ వ్యతిరేకోద్యమాన్ని తీవ్రతరం చేయటానికి నిశ్చయించింది.

పక్షం రోజులలో 13 వేల అరెస్టులు

కేరళలో ఉద్యమ స్వరూపం

తిరువనంతపురం, జూన్ 26: కేరళలో ప్రభుత్వ ప్రతికూలపక్షాలు ప్రత్యక్షచర్య ప్రారంభించినదాది ఈ 14 రోజులలో మొత్తం 13,600 పైచిలుకువుంది అరెస్టు అయినట్లు తెలిసింది.

వీరిలో 4180 పైచిలుకు మందిని జైళ్లలోపెట్టి, మిగతావారిని హెచ్చరికలుచేసి వదిలిపెట్టారు.

కొరుమూరు జిల్లాలోని రేపు జిల్లాలో 292 ప్రయివేటుస్కూళ్ళువిద్యాశిక్షణానికి నిరసనసూచకంగా మూసివేయ బడినవని విమోచన సమరసమితి ప్రకటించింది. జిల్లాలో మొత్తంస్కూళ్లు 877 అనీ, 85 పర్సెంటు స్కూళ్ళు అనీ ఆ ప్రకటనలో వుంది.

కేరళ ప్రభుత్వంపై ప్రజావెల్లువ: మంత్రివర్గానికి నెహ్రూ వివరణ

ఎన్నికల విషయం తేల్చుకోవలసింది రాష్ట్ర ప్రభుత్వమేనని ప్రధాని భావం

న్యూఢిల్లీ, జూన్ 25: కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వానికి ప్రతికూల్యం చాలా విస్తారంగా వున్నదనీ, సర్వవర్గాలలో, కులాలలో ఇది వున్నదనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు కేంద్రమంత్రిమండలి సమావేశంలో తెలిపినట్లు తెలిసింది.

కమ్యూనిస్టులపక్షంకూడా చెప్పుకోదగిన ప్రజాబలం వున్నప్పటికీ బహుసంఖ్యాకులైన ప్రజలలో ప్రభుత్వం అంటే తీవ్ర అసంతృప్తి ఏర్పడిందనేది, వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్నారనేది స్పష్టమే ననికూడా ప్రధాని అన్నారట.

తిరువనంతపురంలో తాము కాంగ్రెస్ వారితోనూ, ఇతర పక్షాల నాయకులతోనూ జరిపిన సమాలోచనల వైఖరిని కూడా శ్రీ నెహ్రూ తమ సహచరులకు తెలియజేశారట.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు రేపు సమావేశం కానున్నది. శ్రీ నెహ్రూ ఆ సమావేశంలో కేరళ రాష్ట్రం గురించి తమ అభిప్రాయాన్ని ఇంకా వివరంగా తెలుపుతారని అనుకొంటున్నారు.

ఎన్నికల నిర్వహణ

శ్రీ నెహ్రూ కేరళనుంచి ఈ మధ్యాహ్నమే తిరిగివచ్చారు. వచ్చిన కొలది సేపటికే మంత్రిమండలి సమావేశం జరిగింది.

విమానాశ్రయంలో వారు దిగీ దిగటంతోడనే పత్రికా ప్రతినిధులు చెల్లికేరళ రాష్ట్ర పరిస్థితిని గురించి ప్రశ్నించారు. తిరువనంతపురంలోవిమానం ఎక్కముందు శ్రీ నెహ్రూ ఎన్నికల గురించి మాట్లాడిన దానిని ప్రస్తావించి, 'మరి ఎన్నికలు జరపవలసింది కేంద్ర ప్రభుత్వమా లేక కమ్యూనిస్టులు అధికారంలో వుంటూ నేనా' అని ఒకరు అడిగారు.

నెహ్రూఇట్లా సమాధానం చెప్పారు: ప్రస్తుత పరిస్థితి నుంచి బయట పడటానికి ఎన్నికలు జరపటం మార్గమా కాదా అనేది నిర్ణయించవలసింది కేరళ ప్రభుత్వమే. కేంద్రం ఏమి చేసిదీ పరిస్థితులపట్టి వుంటుంది. ఆందోళన రేపటం, మెజారిటీని గురించి సందేహాలు కలగటం వచ్చినప్పుడు ప్రజాస్వామిక మార్గం ఎన్నికలు జరపటమే. ఆ జరపటమా, మానటమా అన్నది ముందు ఆ ప్రభుత్వమే నిశ్చయించాలి.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు రేపటి సమావేశంలో ఏదైనా తుది నిర్ణయం చేసుకుందని తెలుస్తున్నారా అని అడుగగా, అన్నీ ఆలోచించి సలహా సంప్రదిస్తారని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రశ్న: కేరళ కాంగ్రెస్ ఉద్యమాన్ని విరమిస్తుందంటారా?

జవాబు: ఒక దాంట్లోనుంచి ఇంకో దాంట్లోకి పోబోకండి. ఇంకోరోజున అనేక ప్రతి ప్రతికూలపక్షానికీకల ప్రజాస్వామిక హక్కులు, పద్ధతులు వేరు కావచ్చు. వారికి నేను చెప్పేందల్లా ఇప్పుడు జరుగుతున్నమాదిరి పికెటింగుకూడదని మాత్రమే. అది నా వ్యక్తిగత అభిప్రాయం.

ప్రశ్న: స్కూళ్ళముందుపికెటింగు, లేక సర్కారు కచేరీలముందు పికెటింగు కూడానా?

జవాబు: కచేరీ ముందు పికెటింగు కూడదు. స్కూళ్ళు, బస్సులముందు అవలేకూడదు. సూచనప్రాయంగా పికెటింగువుంటే వుండవచ్చు. అది వేరే విషయం. కాని స్కూళ్లు, బస్సులముందు పికెటింగుపనికిరాదు. ప్రజాస్వామ్యంలో శాంతియుతమైన ప్రదర్శనల ద్వారా ఆందోళనచేసేవీలు ఎవరికైనా వుంది.

రాజీనామా?

కమ్యూనిస్టులకూ ప్రతికూల పక్షాలవారికీ రాజీకుదిరే సావకాశమేమైనా వున్నదంటారా అని అడగగా, తాము పరిస్థితిని అవగాహన చేసుకోవటానికి ప్రయత్నించాలనీ, ఇప్పుడు ఇంతకంటే ఇంకేమీ చెప్పజాలరనీ శ్రీ నెహ్రూ అన్నారు. అది చాలా క్లిష్టమైన పరిస్థితిఅనీ, అయితే అంతా శాంతంగా వుంటుందనే ఆశిస్తున్నామనీకూడా శ్రీ నెహ్రూ అన్నారు.

అధ్యక్షురాలి ఆదేశం

కాంగ్రెస్ అధ్యక్షురాలి పనుపున కేరళపరిస్థితిని పరిశీలించబోయిన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీకూడా శ్రీ నెహ్రూతో నే వచ్చారు.

ఆయన ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము అధ్యక్షురాలికి నివేదిక సమర్పిస్తామన్నారు. రేపటి పార్లమెంటరీబోర్డు సమావేశానంతరం అధ్యక్షురాలు కాంగ్రెసుకు ఏదైనా ఆదేశం పంపవచ్చునని కూడా అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఆదేశించేదాకా ఆందోళన సాగుతూనే వుంటుందని కేరళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నారనిపిస్తుందా అని అడగగా, అవునని మునిముందే అధ్యక్షురాలు కాంగ్రెస్ సమావేశం ఏర్పాటు చేయవచ్చునని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

ఇటీవల హిమాలయాలలోని బందర్ పంచ్ 'ఒకటి' (20,956 అడుగులు) శిఖరం అధిరోహించిన సైనికవర్గం సభ్యులను పదాతి బలాధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమయ్య న్యూఢిల్లీలో జూన్ 24 న తేదిని రక్షణశాఖమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు పరిచయం చేశారు. శ్రీ మీనన్ సైనికవర్గం వారుకుడు కాప్టన్ జగజిత్ సింగ్ కరచాలనం చేస్తున్నారు. చిత్రంలో జనరల్ తిమ్మయ్య (ఎడమవైపు ఆఖరివారు)ను, తదితర సైన్యాధికారులను చూడవచ్చు.

విశాఖలో రైల్వేసిబ్బందికి గృహాల నిర్మాణంలో లోపాలు

నాసిరకం సామగ్రి వినియోగం: కేంద్రపోలీసుశాఖ దర్యాప్తు

విశాఖపట్టణం, జూన్ 24: తూర్పురైల్వే సిబ్బందికి గాను ఇక్కడ నిర్మించిన, నిర్మిస్తున్న గృహాలను సక్రమమైన గృహనిర్మాణ సామగ్రిని ఉపయోగించలేదని తోచినందున కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పోలీసుశాఖ ఒక తీరం సమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రత్యేకఇంజనీరును తీసుకువచ్చి గృహాలు పరీక్ష చేయిస్తున్నారు.

ఈ గృహాల నిర్మాణానికి సుమారు రు 12 లక్షలు అవుతున్నది. రైల్వేఇంజనీరింగుశాఖ పర్యవేక్షణక్రింద కంట్రాక్టర్లు ఈ గృహాలు నిర్మిస్తున్నారు.

(స్వ. వి.)

పార్వతీపురం మంచినీటి పథకం

అంచనాలు మంజూరు

హైదరాబాదు, జూన్ 25. శ్రీకాకుళం జిల్లా, పార్వతీపురం పంచాయతీకి మంచినీటి సరఫరా పథకానికి రు 12,70,000 అంచనాలను ప్రభుత్వం మంజూరు చేసింది.

అంతేగాక ప్రభుత్వంవారు 1959-60 లో తెలంగాణా ప్రాంతంలో అబిడ్స్ భవన నిర్మాణమునకుగాను రు 8,38,000 లకు మించని మొత్తమును కూడా మంజూరు చేశారు.

పిడుగుపడి 12 ఏండ్ల బాలుని మృతి

ముగ్గురికి గాయాలు

ఒంగోలు, జూన్ 25: ఇక్కడికి అయిదు మైళ్ళలోని లింగంగుంట గ్రామంలో ఈ నెల 23 మధ్యాహ్నం పదకొండుగంటలప్పుడు పిడుగుపడి 12 సంవత్సరాల వయస్సు బాలుడొకడు అప్పటికప్పుడే మరణించాడు. ఇంకో ముగ్గురు గాయపడ్డారు వీరు రజకులట. ఒక బావిదగ్గర గుడ్డలు ఉతుకుతూండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది. గాయపడ్డవారు కోలుకొంటున్నారు.

(స్వ. వి.)

కరాచీ నగరస్థాయి తగ్గింపు

కరాచీ, జూన్ 25: చీఫ్‌కమిషనర్ ప్రాంతంగాఉన్న కరాచీ నగరస్థాయిని కమిషనర్ పాలనకు తగ్గించటానికి పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించిందని అధికారికార్యాలయ ప్రకటన జరిగింది.

రాజధానిని రావల్పిండికి మార్చాలనే నిర్ణయాన్ని బట్టి ఇది జరిగినట్లు భావిస్తున్నారు.

ఇరాక్ సేనలకు అణ్వస్త్రాలు; సోవియట్ యుద్ధవిమానాలు

సుసజ్జితం చేసే కార్యక్రమం పూర్తి

బాగ్దాద్, జూన్ 25: అణ్వస్త్రాలతోకూడా అనుసంధానమైన ఆయుధాలు అన్నితోను ఇరాక్ సాయుధ బలాలను సుసజ్జితంచేసే కార్యక్రమం సమాప్తమైనదని బాగ్దాద్ ప్రజాన్యాయస్థానం అధ్యక్షుడు కర్నల్ ఫాదెల్ తిబ్బాన్ మాదాపీ నేడు ప్రకటించారు.

వాటిలో రాడార్ పరికరాలు, రష్యాలో నిర్మించిన 'ఎమ్. ఐ. జి.', 'ఇల్యూషిన్' రకాల విమానాలు ఉన్నవని ఆయన అన్నారు. "ఈ విమానాలు మార్గమధ్యంలో పెట్రోలు పోయవలసిన అవసరంలేకుండా శీఘ్ర విమానాలను తరిమివేసి ఇరాక్‌ను రక్షించడానికి సరిహద్దులవుపళ్ళి తిరిగి రాగలవు" అనికూడా ఆయన చెప్పారు.

ఇటీవల మోసూల్ లో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్న నేరానికి ఇరాక్ సైన్యాధికారులు పారులు 21 మందిపై జరుగుతున్న విచారణ సందర్భంలో కర్నల్ మాదాపీ పైవిధంగా చెప్పారు.

29 పురపాలక సంఘాల పదవీకాలం పొడిగింపు

హైదరాబాదు జూన్ 26: ప్రభుత్వం రాష్ట్రంలోని 29 పురపాలక సంఘాలలోని సభ్యుల పదవీకాలమును 1959 సెప్టెంబరు 30 తేదీవరకు పొడిగించింది.

అవి ఏమన: కర్నూలు ఆదోని, నంద్యాల, అనంతపురం, గుంతకల్, తాడిపత్రి హిందూపూర్, కడప పొదుటూరు, చిత్తూరు, నెల్లూరు, గూడూరు, ఒంగోలు, బాపట్ల, నరసారావుపేట మచిలీపట్నం, గుడివాడ, ఏలూరు, భీమవరం, పాలకొల్లు, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, పెద్దాపురం, విజయనగరం, భీమునిపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, సాలూరు.

బాల్కన్ ప్రాంతంలో 'శాంతి మండలం'

ఎనిమిది దేశాలకు రష్యా పటిపాదన

మాస్కో, జూన్ 25: బాల్కన్ ద్వీపకల్పంలోను, ఏడ్రియాటిక్ సముద్ర ప్రాంతంలోను రాకెట్ అణ్వస్త్రరహితమైన శాంతిమండలం ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తూ సోవియట్ ప్రభుత్వం పేరు మాస్కోలోని ఎనిమిదిదేశాల రాయబారులకు లేఖలు అందజేసినట్లు సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించినది.

అలాంటి ఆయుధాలను తమ భూభాగంలో ఉంచడానికి నిరాకరించడం ఆ ప్రాంతంలోనికి క్షేమకరమని విశ్వసిస్తున్నట్లు సోవియట్ ప్రభుత్వం తెలియపరచినది.

ఈ లేఖలను అమెరికా, ఫ్రాన్స్, బల్గేరియా, గ్రీస్, ఇటలీ, టర్కీ దేశాల రాయబారులకు అందజేయడం జరిగినది. ఆల్బేనియా, రుమేనియా దేశాల ఛార్జిడి అఫైర్స్‌కుకూడా ప్రతులు అందజేశారు.

బొంబాయిలో గాలివాన

బొంబాయి, జూన్ 25: ఉగ్రతమైన గాలితోను, జల్లులతోను ఈ వేళ నగరంలో వర్షకాలం ప్రారంభమైంది.

పూనా హాలావరణకేంద్రం నివేదికలు, వచ్చే 24 గంటలలో బొంబాయిలోను దక్కన్ ప్రాంతంలోను ఋతుపవనాలు ప్రారంభమవుతాయనిచేసిన సూచన నిజమయ్యే అవకాశం కన్పిస్తోంది.

నగరంలో సాధారణంగా వర్షఋతువు జూన్ 10 వ తేదీలోగా ప్రారంభమయింది. కాని ఈ ఏడు ఆలస్యం అయింది. 1905 సంవత్సరంలోకూడా ఈ విధంగానే వర్షఋతువు ఆలస్యంగా ప్రారంభమైంది.

సహకార సంఘాల సహాయం స్థితిపరులకే దక్కుతున్నది

కేంద్రమంత్రి దేవి విమర్శ: అవినీతిపరులను రచ్చకు యీడ్చాలని సూచన

న్యూఢిల్లీ, జూన్ 25: ఇప్పుడు యిస్తున్నమాదిరి బాగా ఆస్తిపాస్తులున్నవారికే ఋణాలు యివ్వకుండా, మంచి ప్రయోజనకరమైన కార్యకలాపాలకు ఋణాలు యివ్వాలని డెవలప్‌మెంట్ కమీషనర్ల సమావేశాల్లో పదేపదే సిఫార్సులు చేస్తున్నప్పటికీ, యింతవరకు అంతా చెప్పుకోతగ్గ అభివృద్ధి జరుగలేదు. దేశంలోని సహకార సంస్థలు-బ్యాంకులు గానీ, యూనియన్లు గాని, ఏదైనప్పటికీ సహకార ఉద్యమంలో ఆయువుపట్టులాంటి యీ విషయంపట్ల అంతా శ్రద్ధచూపిస్తున్నట్లు కనిపించలేదు' అని కేంద్రసమాజ అభివృద్ధి, సహకారశాఖమంత్రి శ్రీ యస్. కె. దేవి తెలియజేశారు.

వ్యక్తిగతంగా పనిచేసుకోటానికి కొద్దిపాటి సాధనసంపత్తి లేనవారు, తమ శక్తియుక్తులను, ఆర్థిక స్తోమతును పెంపొందించుకోగలిగేటట్లు వారిని ఒకచోట చేర్చటమే సహకార ఉద్యమం యొక్క ప్రధానలక్ష్యమని, జాతీయ సమాజ అభివృద్ధి నిమిత్తం మండలి అధ్యక్షుడు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేవి వివరించారు.

ఇంతవరకు సహకారఉద్యమం యిస్తూ ఉన్న సహాయాన్ని సమాజంలో బాగా పలుకుబడిగల ఉన్నతవర్గంవారే అనుభవిస్తున్నారనీ వీరు సభ్యుల్లో 22 నుంచి 25 శాతం మాత్రమే ఉన్నారనీ మంత్రి చెప్పారు.

'ప్రజా సంస్థలకు ఎక్కువ అధికారాలను బాధ్యతను అప్పగించాలి. ఈ విషయంలో సమాజ అభివృద్ధి ఉద్యమం అనుసరిస్తున్న పద్ధతి మంచి ప్రయోజనకరంగా ఉంది. ఈ ఉద్యమం రాష్ట్ర ప్రభుత్వాలు, యింకా క్రిందివరకుగల బ్లాక్ డెవలప్‌మెంట్ సంఘాలు అధికారాలను బాధ్యతను అప్పజెప్పండి. సహకార క్రయవిక్రయ సంఘాల్లాంటి సహకార సంస్థలు యింకా శైశవంలోనే ఉన్న ప్రస్తుత సమయంలో ప్రముఖులైన అధికారులు సభ్యులుగా ఉన్న యీమండలి బాగా కృషిచేయగలదనే ఆశిస్తున్నాను.

భారతదేశంలో 50 సంవత్సరాల నుంచి కృషిచేస్తున్న యీ సహకార ఉద్యమము ఎన్నో ఘనకార్యాలను సాధించింది. అయితే యీ ఘనతతోపాటు సమంగా అవతల అపఖ్యాతి కూడా పెరుగుతూనే వచ్చింది. ఈ ఖ్యాతి, అపఖ్యాతులు ఒకదాని కొకటి దీటుగానే ఉన్నాయి. ఈ ఉద్యమం ఖచ్చితంగా పురోగమించాలంటే, మంచిని పెంపొందించుకోవటం అవసరం. నిజాయితీ సామర్థ్యాలతోపాటు, కష్టపడి పనిచేయగల సహకారవాదులను ప్రోత్సహించినంతమాత్రంచేత యీ పని కాదు వేరగు. ఇప్పుడు ఉన్నతి స్థానాలను ఆక్రమించుకొనిఉన్న అసమర్థులను, అవినీతిపరులను అక్కడినుంచి తొలగించాలి. అల్లా తొలగకుండా క్షీణించుకొని కూర్చున్నవారిని ప్రజలలో వారావారి పరిధిలో చేసి, న్యాయస్థానాలకు ఎక్కించాలి. ఈ పని జరిగినప్పుడే సహకార ఉద్యమం పురోగమిస్తుందని అని శ్రీ దేవి స్పష్టం చేశారు.

తరువాతి ప్రైమరీ, జిల్లా స్థాయిల మధ్య కొన్ని సంస్థలను ఏర్పాటుచేసే విధానాన్ని గురించి పరిశీలించవలసిందిగా యీ మండలికి ఒక ఉపసంఘాన్ని నియమించింది. సహకార ఉద్యమాభివృద్ధికి రూపొందించబడిన నూతన కార్యక్రమం, యీ కొత్త సంస్థల ఏర్పాటును సూచించింది. పర్యవేక్షణ, విద్య, వ్యవస్థీకరణ, ప్రాథమిక సంఘాల అభివృద్ధికి సమాజ అభివృద్ధి కేంద్రం (బ్లాక్) స్థాయిలో యూనియన్లను ఏర్పాటు చేయాలని, యీ నూతన కార్యక్రమం ముఖ్యంగా సిఫార్సుచేస్తుంది.

ప్రణాళికా కాలంలో పరపతి, మార్కెటింగ్, వర్గీకరణలకు ప్రాధాన్యం యిస్తూ, సహకార ఉద్యమాభివృద్ధికి ఒక ఉపాయిదా కార్యక్రమాన్ని తయారుచేసి నిమిత్తం మరో ఉపసంఘాన్ని గూడా బోర్డు నియమించింది.

ఇంకా యీ బోర్డు, సహకార సిద్ధాంతాన్ని గురించి, కార్యనిర్వహణ సంఘాల సిఫార్సులను గురించీ గూడా చర్చించింది.

రష్యంలో మధ్యరకం సిగరెట్ ఫ్యాక్టరీ ఏర్పాటు

ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

అనులాపురం, జూన్ 24: పొగాకు పరిశ్రమ ప్రస్తుతం ఎగుమతుల్లోఎదుర్కొంటున్న చిక్కులు పరిష్కారానికి వీలుగా రాష్ట్రంలో మధ్యరకం సిగరెట్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తే ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రి శ్రీవి. తిమ్మారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి నిన్న ముమ్మడివరంకువెళ్లి బాలయోగిని సందర్శించారు. శాసనసభ్యుడు శ్రీ ఎన్. రామభద్రరాజు స్వాగతం చెప్పారు.

ఆ తరువాత కోనూరు పాడుకు మంత్రి వెళ్ళారు. మంత్రి గౌరవార్థం శ్రీ రామభద్రరాజు విందు చేశారు. అక్కడినుంచి మంత్రి అమలాపురం వెళ్లారు.

గంగల కుర్రులో వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి గౌరవార్థం అమలాపురం భూమి తనఖా సహకారబ్యాంకు అధ్యక్షుడు శ్రీ వాడ్రేవు జగ్గరాజు విందు చేశారు.

అక్కడినుంచి అంబాజీపేట వెళ్లి అక్కడి కొబ్బరి పరిశోధనా కేంద్రాన్ని మంత్రి చూచారు. కేంద్రం అధికారులు క్రీయుతులు కైలాసరావు రామమోహనరావుగారులు స్వాగతం చెప్పారు. కేంద్రానికి కావలసిన పరంజామా సంగతిని శ్రీ కైలాసరావు, తదితరులు మంత్రికి వివరించారు.

గోదావరి సంగమం చేరువలో బలుసుతిప్ప మత్స్య పారిశ్రామిక కేంద్రాన్ని అభివృద్ధిచేసి, డెల్టా ప్రాంతానికి వినియోగపడే వ్యవసాయ పాఠశాలను ఏర్పాటుచేయ వలసినదిగా కోరుతూ మంత్రికి ఒక విజ్ఞప్తిని శ్రీ డి. వి. సుబ్బారావు సమర్పించారు.

తరి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటుచేయించి ఈయేడు కొబ్బరి తోటలన్నీ దెబ్బతిన్నవి కనుక తోటలపై అన్నిరకాల పన్నులను మినహాయించే యేర్పాటు చేయించవలసినదిగా కోనసీమ అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ జె. వి. బి. రామస్వామిగారు.

పొగాకు రైతుల తరఫున విన్నవించుతూ కూడా మంత్రికి విజ్ఞప్తులను సమర్పించారు. గోదావరి వరదిపాలైన లంకభూముల రైతులకు కూడా మంత్రికి వివరించారు.

రైతులతో మంత్రి తిమ్మారెడ్డి జరిపిన ఈ సమాలోచనలలో శ్రీ జి. వి. సుబ్బారావు, అమలాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ పి. హెచ్. వి. సుబ్బారావు, అమలాపురం భూమి తనఖా సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వాడ్రేవు జగ్గరాజు, శాసనసభ్యుడు శ్రీ నడింపల్లి రామభద్రరాజు, శ్రీ సి. వరదరాజు మొదలైనవారు పాల్గొన్నారు.

(స్వ. వి.)

గంటల పంచాంగం

వికారినామ సం॥ జ్యేష్ఠ బ॥ సప్తమి 1959 సం॥ జూన్ 27 శనివారం
బ॥ సప్తమి 15-0 పూ॥ భా॥ 10-26 వర్జ్యం 20-51 ల 22-35 కు.
బ॥ అష్టమి జూన్ 28 ఆదివారం
బ॥ అష్టమి 16-33 ఉ॥ భా॥ 12-30 వర్జ్యం రా॥ 1-49 ల 3-34 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరించిక
వరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి
వరాయణము పరమదర: పథమల శ్రేష్ఠన్
(మహాభారతము)

వికారినామ సం॥ జ్యేష్ఠ బ॥ సప్తమి
శనివారం

కేరళస్థితి

కేరళలో ప్రభుత్వంపై ప్రతికూలపక్షాల సమైక్యమహోద్యమం ప్రారంభమై నిన్నటితో పదిహేనురోజులు పూర్తి అయినవి. మొదటిరోజు - జూన్ 12- ఏ విధమైన వికృతసంఘటనలు లేకుండా ప్రశాంతంగానే గడచిపోయింది. ఆ రోజు అమితని గ్రహంతో వ్యవహరించినందుకు ఇటు ఉద్యమకర్తలను, అటు ప్రభుత్వాన్ని కూడా అభినందించి వున్నాము. కాని, ఆ తర్వాత రెండు మూడు రోజులలో జరిగిన దారుణ సంఘటనలను బట్టి రాష్ట్రప్రభుత్వం తొలినాటి ఆ నిగ్రహశక్తిని కోల్పోయినట్లు స్పష్టపడింది: నిరాయుధులైన ప్రదర్శకులపై తుపాకీకాల్పులు జరిపి పదకొండు నిండు ప్రాణాలను బలిగొనడం సంభవించింది. సభ్యతా ప్రపంచమంతా ఈ హత్యాకాండను ఐక్యకంఠంతో ఖండించకుండా వుండలేక పోయింది. రాష్ట్రపాలకులకే తమ ధోరణి అసహ్యమనిపించి కాబోలు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ "ఇకమీద కాల్పులు జరగవనే ఆశిస్తున్నాను" అన్నారు. తర్వాత కాల్పులు జరగలేదు కాని, ఏ రోజు కారోజు వేలకొద్దీ ప్రదర్శకులను అరెస్టుచేసివేస్తున్నారు; ఇప్పటికి అనేకవేల మందిని నిర్బంధించినా, ఈ 'శాంతి సమరం' ఉధృతంగానే సాగుతున్నది. సమసిపోయే సూచన లెక్కడా కనుపించవు; ఉద్యమానికి నూతన స్వరూపమిచ్చి యథాప్రకారం కొనసాగించడానికే రాష్ట్రకాంగ్రెస్ నిర్ణయించింది.

ఈ పరిస్థితులలో ముఖ్యమంత్రి ప్రత్యేకాహ్వానం మీద ప్రధాని నెహ్రూ తిరువనంతపురం వచ్చి పరిస్థితిని స్వయంగా పరిశీలించి, విభిన్నపక్షాల నాయకులతో సంప్రతించి వెళ్ళారు: ఎవరికీ ఏ విధమైన ఆదేశం ఇవ్వకపోయినప్పటికీ ప్రధానమంత్రి ఉభయులూ కొన్ని ముఖ్యమైన సూచనలు మాత్రం చేసినట్లు తెలుస్తున్నది. ప్రస్తుత ఉద్యమానికంతకూ కీలకంగా వున్న విద్యాచట్టంలోని ఆక్షేపణీయమైన అంశాలమీద ఉభయపక్షాలవారూ ముఖాముఖి చర్చించి ఏకీభావానికి రావడం ఈ సూచనలలో ఒకటి. ఏ అంశం మీదనైనా ఏకాభిప్రాయం కుదరకపోతే దాన్ని ప్రధానమంత్రికి తర్వాత నివేదించవచ్చు. ఏకీభావం కుదిరితే వారూ వారి అమలును తాత్కాలికంగా నిలిపివేయాలన్నది కూడా నెహ్రూ సలహా. పోలీసు కాల్పులపై నిష్పాక్షిక విచారణ జరిగితీరాలన్నది ప్రధాని నెహ్రూ సూచనలలో మరొకటి. ఏదోవిధంగా ఉద్యమం ఆగిపోవడమే అభిమతంగా గల ప్రభుత్వం ఈ సూచనలను అంగీకరించడంలో ఆశ్చర్యం లేదు. అందుచేత పోలీసుకాల్పులపై న్యాయవిచారణ జరగాలంటే ప్రశాంత వాతావరణం అవసరమనీ, ఉద్యమం ఆపివేయాలనీ సాకు చెబుతున్నారు. ఉద్యమ నిర్వాహకులను గాని, ప్రజలను గాని ఈ సాకుతో మభ్యపెట్టడం సాధ్యపడదనే భావించవచ్చు.

విద్యాశాసనంలో వున్న ఆక్షేపణీయాంశాలమీద చాలా కాలంనుంచీ తర్జనభర్జనలు, సభావేదికలమీద చర్చలు, తీవ్రవిమర్శలుసాగుతూ వేవున్నవి. ఇప్పుడు కొత్తగా ఉభయుల మధ్యా చర్చలు జరగడం అవసరమా అన్నదికూడా ప్రశ్నే. విమోచనసమరసమితి నాయకుడు శ్రీ పద్మనాభన్ చెప్పినట్లు అసలు పూర్తిగా శాసనం అమలునే నిలిపివేయవలసి వుంటుంది. రాష్ట్రప్రభుత్వం అందుకు సమ్మతిస్తుందని తోచదు. సమ్మతించకపోతే అసలు సమాలోచనలే జరగకపోవచ్చు. అప్పుడు ఉద్యమం బీభత్సంగా పరిణమించవచ్చు.

ఈవిధమైన విపత్కర పరిస్థితులకు విరుగుడు, ప్రధాని సూచించినట్లు, ఎన్నికలే. మొత్తం 127 గురు సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో ప్రతికూల పక్షాలకు చెందిన 62 మంది కలసికట్టుగా రాజీనామా ఇస్తే ఫలితం రాష్ట్ర పాలనలో సంపూర్ణ ప్రతిష్టంభనే. కనీసం ఆ ప్రతిష్టంభనా పరిష్కారానికైనా ఎన్నికలు జరగక తప్పదు.

ఒంగోలులో నీలిమందు పౌను రు 4-14-0

చింతపండు పీసె రు 2

ఒంగోలు, జూన్ 25: ఒంగోలులో ఇంతవరకూ పౌను రు 1-12-0 అమ్మిన నీలిమందు ఇప్పుడు పౌను రు 4-14-0 అమ్ముతున్నారు. ఇంతవరకూ పీసె 10 అణాలూ 14 అణాలూ అమ్మిన చింతపండు పీసె ఇప్పుడు రు 2 అమ్ముతున్నారు. ధరలు చాలా పెరిగినవి.

స్వ. వి.

బొంబాయి, జూన్ 25: ఈసారి భారత విజ్ఞాన శాస్త్రజ్ఞుల కాంగ్రెస్ మహాసభ 1960 జనవరి 3 నుంచి 9వరకు బొంబాయిలో జరుగుతుంది.

"రిక్షాల నిషేధం విషయంలో తొందరపాటు పనికిరాదు"

అఖిలభారత రిక్షాల యజమానుల సభలలో విజ్ఞప్తి

రాజమండ్రి, జూన్ 24: సైకిల్ రిక్షాల సమస్య చాలా తేలికైన సమస్య. రిక్షాల యజమానుల దృష్టితో దీనిని పరిశీలించడం భావ్యంకాదు. కొన్ని లక్షలమందికి జీవనాధారంగా, చేదలకు రవాణా సౌకర్యంగా ఈ పరిశ్రమను ఉపయోగపడుతున్నది. మానవతాదృష్టీ, రిక్షాకార్మికుల ఆరోగ్యరక్షణ సమాజ సమే అయినా తొందరపడి రిక్షాలను నిషేధించి నిరుద్యోగసమస్యను ఇంకా ఎక్కువ చేయడం భావ్యంకాదు." అని అఖిలభారతి సైకిల్ రిక్షాల యజమానుల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి అన్నారు. పశ్చిమ పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. ఎల్. ఎన్. రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది.

పశ్చిమ బెంగాలు, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తమిళనాడు, తదితర రాష్ట్రాలనుంచి మొత్తం 165 మంది ప్రతినిధులు వచ్చారు. శ్రీమతి మీనాంబాళ్ శివరాజ్, శ్రీయుతులు గోపాల అయ్యార్ ఎ. పి. అరుణాచలంపిళ్ళై (తిరుచిరాపల్లి) రహింతుల్లా (హైదరాబాదు), కె. సి. పి చెట్టియార్ (విజయవాడ), అగర్వాల్ (కలకత్తా) ఎస్. ఎస్. బోస్ (బారక్పూర్), సి. ఎ. హాక్ (కటక్) మొదలైనవారు ప్రతినిధులుగా వచ్చారు.

ధనశేఖరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఉడుత శేషగిరిరావు పతాకోత్సవం చేశారు.

ప్రతినిధులకు సమావేశకర్త శ్రీ మల్లిపెట్టి శ్రీహరిరావు స్వాగతం చెప్పారు. స్వాగతోపన్యాసంలో ఇట్లా ఉన్నది: "దేశంలో గోలూ సగటున 10 కోట్ల మంది రిక్షాలలో ప్రయాణం చేస్తున్నారు. ఇది చవక రవాణా సౌకర్యం. ప్రజల అభిమానమే ఈ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి కారణం."

"ఇటువంటి పరిస్థితులలో సైకిల్ రిక్షాలను నిషేధించాలని భారతి ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలూ ఆలోచించడం తొందరపాటే సరి. పరిక్షాలను నిషేధిస్తారు. దానికి బదులు సామాన్యులకోసం వారి రోడ్డురవాణా సౌకర్యం యేర్పాటు చేస్తారూ? ఇప్పుడు ఈ పరిశ్రమలో బతుకుతున్న 25 లక్షలమందికీ ఏమి వృత్తి చూపిస్తారూ? మన పట్టణాలలో రోడ్లు చాలా ఇరుకు. వాటిమీద ప్రయాణానికి సైకిల్ రిక్షాకంటే లాయక్కి అయిన ప్రయాణసాధనమేది? ఈ సమస్యలన్నింటినీ భారతి ప్రభుత్వానికి వివరించి సైకిల్ రిక్షాలను నిషేధించే ఆలోచనను విరమింపచేయాలి."

వ్యవసాయమే ప్రధానవృత్తిగా గల మనదేశంలో నిరుద్యోగసమస్య జటిల సమస్యగా తన్నదనీ, యంత్రాలవాడుకవల్ల నిరుద్యోగం ఇంకా ఎక్కువ కావడం ఈ పరిస్థితులలో సైకిల్ రిక్షాలను నిషేధించడం అంతా విజ్ఞతగా కనిపించడంలేదని సభను ప్రారంభిస్తూ శాసన సభ్యుడు శ్రీ తేలికి లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. రిక్షాల నిషేధం వ్యవహారంలో తొందరపాటు పనికిరాదు. ఈ సమస్యపై ప్రజాభిప్రాయ సేకరణ జరిపితే నిషేధాన్ని ప్రజలువ్యతిరేకిస్తారనే తన నమ్మకమనికూడా శ్రీ రాజు చెప్పారు.

మధ్యతరగతి ప్రయాణ సాధనంగా సైకిల్ రిక్షా చాలా బాగా వినియోగపడుతోందని సభాధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు కర్నిల్ డి. ఎన్. రాజు అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు:

"దేశం మొత్తంమీద గోలూ సగటున పరకోట్లమంది రిక్షాలపై తిరుగుతున్నట్లు లెక్కలున్నవి. మానవతా దృష్టితో ఆరోగ్యభంగం అనే కారణాన రిక్షాలను ప్రభుత్వం నిషేధిస్తే దలిచినట్లే ఇంతకంటే ఎక్కువగా ఆరోగ్యానికి చెడుపుకలిగించే పరిశ్రమలలోని శ్రామికులు మాటేమిటి? కలపదూలాలను మోయడం కంటే, బస్తాలను మోయ్యడంకంటే రిక్షాతొక్కడం ఆరోగ్యానికి ఎక్కువ చెడుపు కలిగించదు. మానవతా దృష్టితో చూస్తే ఇది మంచి పీనల మెనుకోగు. రిక్షాల యజమానులసంఘమూ, కార్మికులసంఘమూ ఐక్యమై రిక్షాలపై నిషేధాజ్ఞ అమలులోకి రాకుండా కృషి చెయ్యాలి."

ఈ సందర్భంలో సమావేశకర్త ప్రచురించిన ప్రశ్నావళిలో సైకిల్ రిక్షా పరిశ్రమ గురించి శ్రీయుతులు కె. సి. పిచ్చయ్య, జి. ఎస్. కృష్ణ, జార్జి ఫిషల్, దామెర్ల వెంకటరావు మొదలైనవారు వ్రాసిన వ్యాసాలు ఉన్నవి.

సైకిల్ రిక్షాలను నిషేధించాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనడం ఆలోచనారహితంగా ఉన్నదని ఆంధ్రప్రదేశ్ సైకిల్ రిక్షా యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. సి. పిచ్చయ్య అన్నారు. ఈ పరిశ్రమను నిషేధిస్తే కొన్నిలక్షల మంది నిరుద్యోగులవుతారని, వారికి వేరేవృత్తి చూపవలసినబాధ్యత తమకు లేదని కార్మికమంత్రి అన్నారు. కనుక దేశమంతటా పటిష్టంగా సంఘాలను ఏర్పాటుచేసి ఆందోళనసాగించడం అవసరమని హెచ్చరిక చేశారు.

ఈపరిశ్రమకు ప్రభుత్వం రక్షణ ఇచ్చి పౌకర్యాలు ఏర్పాటుచెయ్యాలి గాని నిషేధించడం అవివేకమని శ్రీ ఉడుతా శేషగిరిరావు చెప్పారు.

ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 75,000 రిక్షాలు ఉన్నవి. మధ్యతరగతి ప్రజలకు ఇంతకంటే చవక రవాణాసౌకర్యం లేని పరిస్థితులలో దీనిని నిషేధించడం అసమంజసమని శ్రీమతి మీనాంబాళ్ శివరాజ్ విమర్శించారు. ఉదారస్వభావుడైన ప్రధాని శ్రీ నెహ్రూ ప్రజాభిప్రాయం గమనించి యీనిషేధం జరగకుండా చేస్తారని ఆమె ఆశించారు.

శ్రీయుతులు అగర్వాల్, ఎస్. ఎస్. బోస్, ఎస్. ఎ. హాక్ గారలు కూడా ప్రసంగించారు. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ దైతా గోపాలం కళాకారుల జోహార్లు

హైదరాబాదు, జూన్ 21: ప్రఖ్యాత రంగస్థలనటుడు శ్రీ దైతా గోపాలం మృతికి సంతాపం వెలిబుచ్చుతూ నిన్న మషీరాబాదులోని "సురభి" భవనంలో సమావిష్టులైన కళాకారులు ఒక తీర్మానం చేశారు. సభకు శ్రీ స్థానం నరసింహారావు అధ్యక్షత వహించారు.

శ్రీ స్థానం తమ ప్రసంగంలో శ్రీ దైతా గోపాలాన్ని సిద్ధిపురుషుడుగా అభివర్ణించారు. తోడి నటనటులలోను శిష్యులలోను మంచినే స్వీకరించి, చెడును పరిహరించే స్వభావం ఆయనదనీ, కొంచనమాల, రఘురామయ్య, నాగేశ్వరరావువంటి నటీనటులు వారి శిష్యులకు చేసిన ప్రముఖులలో కొందరని చెప్పారు. శ్రీ గోపాలం ఆర్థిక చింతన లేని మహావ్యక్తిఅనీ, తన అవసరాలకు మించి ఇతరులకిచ్చినా స్వీకరించని ప్రవృత్తి కలవాడనికూడా తెల్పారు.

శ్రీ మల్లాది వెంకటకృష్ణశర్మ ప్రసంగిస్తూ ఆంధ్రనాటక రంగాన్ని గురించి శ్రీ గోపాలానికి తెలియని విషయంలేదన్నారు. ఆంధ్ర నాటకరంగస్థలపై ఆంధ్రపత్రికలో వ్యాస పరంపర ప్రకటించడానికి వారి తమకు కావలసిన సమాచారం అంతా ఇచ్చారని చెప్పుకొచ్చారు.

శ్రీ ఎం. ఎస్. రామాచారికూడా ప్రసంగించారు.

తరువాత శ్రీ దైతా గోపాలంఅకాల మృతిపట్ల సంతాపం వెల్లడిస్తూ, సభివారు ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేశారు. ఆయన స్మృతికి అంజలి ఘటిస్తూ రెండునిమిషాలు నిశ్శబ్దం పాటించారు.

ప్రణాళికా పథకాలు

ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాదు, జూన్ 26: ప్రణాళికా పథకాలను ఉద్యోగులు తలచుకపుగానుండకుండా అజమాయిషీ చేయవలసి వుంటే తప్ప పథకాలలో లోపాలు సర్దుబాటు కావని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ సచివాలయంలో సమన్వయ సంఘంలో మాట్లాడుతూ ఉద్యోగులను హెచ్చరించారు. పథకముల అమలుకు ఉద్యోగులు శ్రద్ధతో, ఉత్సాహంతో పనిచేయాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రణాళికల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, సహకారమంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, సాంఘిక పోలీసు మంత్రి శ్రీ సంజీవయ్య, పరిశ్రమల మంత్రి శ్రీ భిగవంతిరావు ఇవ్వాళ ఉదయం 11 గంటలకు సచివాలయంలో వివిధ శాఖాధిపతులు, ప్రభుత్వ కార్యదర్శులతో రెండు గంటలసేపు ప్రణాళికా పథకాల అమలు, అభివృద్ధి గూర్చి చర్చించారు.

ముఖ్యమంత్రి 1958-59 లో ప్రణాళికా కార్యక్రమాల అభివృద్ధిని సమీక్షించారు. బడ్జెటులో రు 60 కోట్లు కేటాయించినప్పటికీ చివరికి రు 36 కోట్ల 55 లక్షలు ఖర్చు అయి దానితో పాటు పంచవర్షం బడ్జెటులో కేటాయించిన రు 42 కోట్లు సక్రమంగా పథకాలలో వ్యయం అయ్యేటట్లు డిపార్టుమెంటులను హెచ్చరించాలని ఉద్యోగులకు చెప్పారు.

ఆయన 1959-60 లో పథకాల మంజూరును కూడా సమీక్షించారు. మొత్తం దాదాపు 1459 పథకాలకు ఇంతవరకు 1173 పథకాలు మంజూరు అయినట్లు తెలియజేశారు. జూలైలో గా మిగిలిన పథకాలు కూడా మంజూరు కావలసివన్నారు.

ఆ తరువాత ప్రణాళికా పథకాల అమలుకు చురుకుగా ఖర్చు జరిగేవిషయమై చర్చజరిగింది. ఆర్థిక మంత్రి ప్రణాళికల కార్యదర్శి శ్రీ సి. నరసింహం చర్చలలో పాల్గొన్నారు.

వివిధశాఖలనుండి చేరిన నివేదికల ద్వారా 1958-59 లో ఆంధ్రలో రు 22.05 కోట్లు, రు 12.5 కోట్లు తెలంగాణాలో మొత్తం రు 34.55 కోట్లు ఖర్చు అయినట్లు తేలింది. ఏరోజు కాన్నిశాఖల్లో తప్ప మొత్తం మీద అభివృద్ధి తృప్తికరంగానే వుంది. మొదటి మూడు సంవత్సరాల్లో ఖర్చు రు 90.08 కోట్ల వరకు వుంది ఇది ద్వితీయ ప్రణాళిక మొత్తంలో 71.4% వుంటుంది. మొదటి రెండు సంవత్సరాలలో జరిగిన లోటును భర్తీ చేసే ఉద్దేశంతో నిరుడు ఖర్చును పెంచటం జరిగింది. ద్వితీయ ప్రణాళిక క్రింద కేటాయించిన మొత్తం రు 175 కోట్లు పూర్తగా వినియోగం కావాలనే సంకల్పం కూడా ఈ హెచ్చింపుకు మరొక కారణం.

వర్తమాన సంవత్సరం కేటాయింపు రు 42.08 కోట్లు పోతే ఇంకా రు 43.68 కోట్లు మిగిలి వుంటుంది. ఈ మొత్తమును ఆఖరు సంవత్సరం ఖర్చు కావలసి వుంది:

1957-59 సంవత్సరంలో ఆహార ధాన్యాల పంట 1957-58 కంటె 5.8 లక్షల టన్నులు ఎక్కువైనట్లు రాష్ట్రప్రభుత్వం అంటున్నారు. 1958-59లో 61.98 లక్షల టన్నులు పండింది. బియ్యం ఉత్పత్తి 10% జొన్న 18% రాగి 18% సన్నజొన్నలు 8% పెరిగింది.

ప్రతిపక్షాలతో చర్చలకు కేరళ ప్రభుత్వ సమ్మతి

ఒప్పందం కుదరనిచో నెహ్రూ మధ్యవర్తిత్వం: నంబూద్రి వెల్లడి

ప్రత్యక్షచర్య ఆగితేనే కాల్పులపై విచారణ

త్రివేంద్రం, జూన్ 25: ప్రతిపక్షాలు జారీచేసిన అభియోగపత్రంలోను వివిధ ఆరోపణలను గురించి, ప్రతిపక్ష ప్రతినిధులతో చర్చించాలని ప్రధానమంత్రి చేసిన సూచనను కేరళ ప్రభుత్వం ఆమోదించినట్లు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ వెల్లడిచేశారు.

ఈ ఆరోపణలను పరిశీలించిన మీదట ఇక్కడ ఒప్పందం కుదరనిచో, ప్రధాన మంత్రే వాటినిగూర్చి పరిశీలిస్తానన్నారు అన్ని పార్టీలకు తగు సలహాలు ఇస్తామన్నారు అని గూడా కేరళ ముఖ్యమంత్రి చెప్పారు.

విద్యాచట్టంలో అతి వివాదగ్రస్తమైన అంశాన్ని గూర్చి కేథలిక్కు చర్చ్ ప్రతినిధులతోను, వాయర్ సర్వీసు సొసైటీ ప్రతినిధులతోను, మేనేజర్ల సంఘం ప్రతినిధులతోను చర్చించడానికి కూడా కేరళ ప్రభుత్వం ప్రధాన మంత్రి సూచించిన విధంగా ఒప్పుకుంది. ప్రధానమంత్రి సూచన ప్రకారము ఆ చట్టంలో 11 వ క్లాజును తాత్కాలికంగా నిలుపుదల చేస్తామని. పై సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతామని, అందులో ఒప్పందం కుదరని పక్షంలో, దీన్ని గూడా ప్రధానమంత్రి సలహా నిమిత్తం పంపిస్తాము. అని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

కాల్పుల విచారణ

కేరళలో జరిగిన కాల్పులను గురించి న్యాయ విచారణ జరిపించవలసిందిగా ప్రధానమంత్రి చేసివున్న సూచనను గురించి శ్రీ నంబూద్రిపాద్ ఇట్లా అన్నారు: ప్రత్యక్ష చర్య అవతలివారు ఉపసంహరిస్తే, అప్పుడు ఈ విచారణను గూర్చి మేము ఆలోచిస్తాము."

త్రివేంద్రం నుంచి శ్రీ నెహ్రూ కడలి వెళ్లిన కొన్ని గంటలలోనే శ్రీ నంబూద్రిపాద్ ఈ ప్రకటన చేశారు. ఇప్పుడు తాను చెప్పిన విధంగా నడుచుకొనవలసిన్నల్ల, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోడానికి తగు మార్గం ఏర్పడగలదనే కేరళ ప్రభుత్వం భావిస్తున్నదో అన్నారు.

కేరళ ముఖ్యమంత్రి తమ ప్రకటనలో ఇంకా ఇట్లా అన్నారు: రాష్ట్రంలో ప్రభుత్వంపట్ల చాలామంది అసంతృప్తిగాను, అపనమ్మకంగాను, వున్నదిగనుక, వారి భావాలు ఏమిటో తెలుసుకోడానికి ప్రయత్నం చెయ్యవలసిందిగా ప్రధానమంత్రి సలహా ఇచ్చారు. ఏసమస్యను గురించి ఎవరు ఎటువంటి అభ్యంతరాన్ని చెప్పినా, వారితో మాట్లాడి న్యాయమైన అభ్యంతరాలన్నింటిని తీరుస్తామని ప్రధాన మంత్రికి మేము హామీ ఇచ్చాము.

"ఇప్పుడు నేను విద్యాచట్టాన్ని గురించి అభ్యంతరాలు చెబుతున్న కేథలిక్ చర్చి, వాయర్ సర్వీసుసొసైటి, స్కూలు మేనేజర్ల అసోసియేషన్ ప్రతినిధులకు, ఇతర స్కూలు మేనేజర్లకు అహ్వానాలు పంపించదలచుకున్నాను. మేనేజర్లతో చర్చలలో అధ్యాపకులను గురించి, వెనకబడివున్న జాతులు, తెగలవారిని గురించి ప్రస్తావన వచ్చివున్నది కనుక, వారితాలూకు సంస్థల ప్రతినిధులను పిలిచి గూడా మాట్లాడదలచుకున్నాము. వీరందరితోను ప్రభుత్వం మంతనాలు సాగిస్తుంది.

"విద్యాచట్టంవల్ల ఏదో జెబ్బతటున్నామనుకుంటున్న చర్చి, వాయర్ సొసైటీ, స్కూలు మేనేజర్లు మొదలయిన వర్గాలతో మంతనాలు జరుపుతున్న సందర్భంలో అభిప్రాయభేదాలంటూ వస్తే, అప్పుడు ఆ అంతరాలను కలిపి కూర్చోపెట్టి, ఆ విభేదాలను సర్దుబాటు చెయ్యడానికి పూనికవహిస్తాము.

"ఇప్పుడు ఈ మూడువర్గాలవారున్నూ, మేముపంపే ఆహ్వానాన్ని అంగీకరించి ప్రధానమంత్రి అభిప్రాయాన్ని పాలిస్తారని ఆశిస్తున్నాను. ఈ సమస్య సత్వరముగా పరిష్కారం కావాలనుకుంటున్న వాళ్ళంతా ప్రధానమంత్రి అభిప్రాయముతో పూర్తిగా ఏకీభవిస్తున్నారు.

"ఈ చర్చల మూలంగా పరిష్కారం కాని సమస్యేమన్నా వుంటే, వాటిని గూర్చి తాను స్వయంగా పరిశీలించి, తగు సలహా ఇస్తానని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. అవతలివర్గాల వారిని ప్రధాన మంత్రి ఈ హామీ సంతృప్తి పరుస్తుందనే అనుకుంటున్నాను.

విద్యాచట్టం

"విద్యాచట్టాన్ని తాత్కాలికంగా నిల్వచేసి చేసే విషయంలో, అందులో వివాదగ్రస్తమైన 11వ క్లాజును అమలు జరపకుండా ఆగడానికి మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. అట్లాగే వివాదగ్రస్తాలయిన మరికొన్ని క్లాజుల అమలును గూడా నిల్వచేస్తాము. ఈ చట్టాన్ని గూర్చి జరిగే చర్చలలో ఏ ఇంకో అంశాన్ని గురించి నన్నా తెగాదావచ్చి, దాన్ని సవరించవలసిన అవసరం కన్పిస్తే, అట్లా చెయ్యడం గూడా మాకు సమ్మతమే.

"ప్రభుత్వంపై ప్రతిపక్షాల వారు అనేకమైన ఫిర్యాదులు, ఆరోపణలు చేస్తున్నారు. ఇందులో నిష్కృష్టమైన ఫిర్యాదులను, ఆరోపణలను గురించి, ప్రభుత్వ ప్రతినిధులు, వివిధ పక్షాల ప్రతినిధులు కూర్చుని చర్చించుకోవడం మంచిదని ప్రధాన మంత్రి సూచించారు. ఇట్లా పరిశీలన జరిగిన అనంతరం గూడా, వ్యవహారం చక్కబడని పక్షంలో ప్రధాన మంత్రి వాటిని గూర్చి పరిశీలిస్తాము అన్నారు. అన్ని పార్టీలకు సలహాలు ఇస్తాము అన్నారు.

"ప్రజల మనస్సులలో వున్న అనుమానాలను, భయాలను పారద్రోలడమే మా లక్ష్యం గనుక, మేము ఏమన్నా తప్పులు చేసివుంటే వాటిని దిద్దుకోవడమూ ఆశయం గనుక, ప్రధాన మంత్రి చేసిన ఈ సూచనలకు మేము ఆమోదించాము. అట్లా అంగీరించినట్లు ప్రధాన మంత్రికి తెలియజేశాము.

"రాష్ట్రంలో జరిగిన పోలీసుకాల్పులనుగురించి న్యాయవిచారణ జరిపించాలని ప్రధానమంత్రి సూచించారు. ఇందుకు మేము అంగీకరిస్తే ప్రజల మనస్సులు చాలావరకు విరిచం అవుతాయని ఆయన అన్నారు. అయినే ఇందులో కొన్నికష్టాలు వున్నాయి. వాటిని గూర్చి ఆయనకు విన్నవించుకున్నాను. ప్రస్తుతం ప్రభుత్వాన్ని స్తంభింపజేసే నిమిత్తి ప్రత్యక్షచర్యఅంటూ జరుగుతూ వుండగా, అటువంటి విచారణ జరిపించడం అసాధ్యం అని చెప్పుకున్నాము. కాని ఈ ఉద్యమాన్ని అవతలివారు ఉపసంహరిస్తే, అప్పుడు అది వేరే విషయం అవుతుంది. అప్పుడు న్యాయవిచారణ సంగతి ఆలోచించవచ్చు.

"ఇక్కడి విశాల అసంతృప్తి, అపనమ్మకంవున్నదని భావించి, ప్రధాన మంత్రి చేసిన సూచనలను మేము ఈ విధంగా ఆమోదించాము. ప్రధాన మంత్రి ఈ సలహాలను అవతలివారు గూడా పాటిస్తారనే నేను విశ్వసిస్తున్నాను. ప్రభుత్వ కార్యాలయాలు దగ్గర, పాఠశాలలదగ్గర, బస్సులకు, పికెటింగు చెయ్యడం పనికిరాదని ప్రధాన మంత్రి అన్నారు. ఈపద్ధతులవల్ల ప్రజలకు చాలా అపచారం జరిగిపోతోంది. అందువల్ల ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్నవారు, రాష్ట్రంలో తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడేట్లు చెయ్యడానికి పూనిక వహించగలరని అనుకుంటున్నాను.

ప్రతిపక్షనాయకుల ప్రకటన

కొచ్చిన్, జూన్ 25: ప్రతిపక్షాల కష్టనివారణాలను తీర్చడానికి ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చేస్తున్న ప్రయత్నం ఫలించనిచో కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం పడిపోయేదాకా ఉద్యమం సాగుతూనే వుంటుందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ నేడొక ప్రకటన చేశారు.

విమోచన సమరసమితి నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ పి. ఎస్. పి. నాయకుడు శ్రీ శ్రీధరన్‌లు గూడా ఇటువంటి ప్రకటనలే చేశారు. "ముఖ్యమంత్రి రాజీనామా ముపాయిదాను తిప్పి, ఇంకో దాన్ని గూర్చి మాకు వారితో చర్చించవలసిన అవసరంలేదు" అని శ్రీ శ్రీధరన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను విమర్శిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ ఇట్లా అన్నారు: "ప్రతిపక్షాలతో చర్చలను ముఖ్యమంత్రి చాలా ఆలస్యం చేస్తున్నారు. విద్యాచట్టం దగ్గర చనుకుబడిన జాతుల పేరు పెట్టి నాటకం ఆడుతున్నారు. ఈ కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచీ ఆడుతున్న నాటకమే ఇది. దీన్ని మాచి ప్రజలు మోసపోయే రోజులు పోయినాయి.

"వివిధ పార్టీలతో రౌండ్ టేబుల్ సభి జరిపిస్తానని ముఖ్యమంత్రి అనడం గూడా ఈ నాటకం ఒక భాగమే. అయితే అటువంటి సభివల్ల ప్రయోజనం ఏమీ వుండదు. ఈ ప్రభుత్వం పదవి వదలడమే ప్రజలకు కావాలి.

"పోలీసు కాల్పులనుగురించి విచారణ పెట్టాలంటే, ఉద్యమాన్ని ఉపసంహరించాలని ముఖ్యమంత్రి అనడంలో, కమ్యూనిస్టు ప్రభుత్వం యొక్క లక్షణం అంతా బయట పడిపోతోంది.

"ముఖ్యమంత్రి అందరికీ ఎర చేసినట్లు ఈ ప్రకటన చేశారు. అయితే దాన్ని మింగి గోతిలో పడేవాళ్లు ఎవరూ వుండరని అనుకుంటున్నాను. ప్రజాస్వామ్యరక్షణంకోసం, ప్రభుత్వాన్ని పడకొట్టడం కోసం పోరాటం సాగుతూనే వుంటుంది."

ప్రధానమంత్రి త్రివేంద్రంలో అన్న మాటలనుగూర్చి మాట్లాడుతూ శ్రీ శంకర్ ఇట్లా అన్నారు: కేరళ ప్రజలు పడుతున్న బాధలు చూచి ప్రధానమంత్రి చాలా భిన్నులైనారు. అందుకోసమే వారు, ఇక్కడ సమస్యలకు ఎన్నికలు ఒక్కటే మందు అని చెప్పారు. కేరళ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంలో నిజంగా ప్రేమే వుంటే, వారు ఆయన ఇచ్చిన ఈ సలహాను తప్పకుండా పాటిస్తారు. కమ్యూనిస్టు అట్లా మాటలతో రాజీనామా చెయ్యరని ప్రధానమంత్రికి తెలియని విషయం కాదు. కమ్యూనిస్టులు రాజీనామా చెయ్యకపోతే, ఇంకా ఘోరాలు జరుగుతాయి. అప్పుడు కేంద్రం ఏమీ చెయ్యడం మంచిదో అది చేయక తప్పనిస్థితి ఏర్పడుతుంది.

ఆంధ్రలో ప్రధానమంత్రి పర్యటన

కార్యక్రమం వివరాలు

హైదరాబాదు, జూన్ 25

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వచ్చేనెల ఆంధ్రప్రదేశ్‌లో మూడురోజుల పాటు పర్యటించనున్నారు

శ్రీ నెహ్రూ జూలై 28 తేదీన విమానంలో వరంగల్లువచ్చి కేంద్ర ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపనచేస్తారు. ఆరోజునే హైదరాబాదులో బహిరంగ సభలో మాట్లాడుతారు.

జూలై 24 న విమానంలో నాగార్జునసాగర్‌కువెళ్లి అక్కడి కుడిలాలను, డాముకాలవల నిర్మాణమును పరిశీలించి విజయవాడచేరి బహిరంగసభలో ప్రసంగిస్తారు.

25 వ తేదీన ప్రత్యేకరైల్లో చీరాల వెళ్లి అక్కడి సహకార నూలుమిల్లుకు శంకుస్థాపనచేస్తారు. ఆరోజునే సెల్లూరులో బహిరంగసభలో ఉపన్యసించ

టెండరు నోటీసు

ది 6-7-1959 సం॥ తేదీ నిడదవోలు పంచాయతీ స్పెస్యూటివు ఆఫీసు గారిచే గాని వారి అధికారము పొందిన యితర అధికారిచేగాని యీ క్రింది పనులు చేయుటకు సీలు చేసిన టెండర్లు పంచాయతీ ఆఫీసు వద్ద మధ్యాహ్నం 4 గం॥ వరకు తీసుకొనబడును. టెండరు షరతులకు ఇతర వివరములకు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పని వివరం	ఎస్టిమేటు మొత్తం	దరావతు
	రు.	రు.
1. సాతి పంగిడిగుడ్డు బ్లాకు మెటలు మరియు రిటైనింగు వాల్సు గాంధి బొమ్మవద్దనుండి ఆఫీసులు అమ్మాడు యింటివాకు	4800/-	280/-
2. ఫ్యాక్టరీగుడ్డు బ్లాకు మెటలు	1560/-	80/-
